మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | ఆదివారం | 31-08-2025 | సంపుటి : 14 | సంచిక :85 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Sunday | 31-08-2025 | Volume :14 | Issue:85 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066



# బీసీ రిజర్వేషన్ పై సంచలన నిర్ణయం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల కోటా పరిమితి ఎత్తివేస్తూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సంచలన నిర్ణయం ద్వారా 50% రిజర్వేషన్ సీలింగ్ (కోటా పరిమితి) ను సడలించడాన్ని టార్గెట్ చేస్తోంది. ఈ దిశగా ప్రత్యేక జీవో (గవర్నమెంట్ ఆర్డర్) జారీ చేయడానికి సిద్ధం అవుతోంది. తెలంగాణ ప్రభుత్వం 42% బీసీ రిజర్వేషన్ ను ప్రత్యేక జీవో ద్వారా అమలు చేయనుంది.పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 285(%ూ%) కు సవరణ:పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 285(%ూ%) లో సవరణలు చేయాలని కూడా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సవరణతో బీసీ వర్గాలకు పంచాయతీ రాజ్ ఎన్నికలలో అధిక రిజర్వేషన్లు కల్పించే అవకాశం ఉంటుంది. ఈ సవరణ ద్వారా, బీసీ వర్గాలు ప్రాతినిధ్యం పెంచుకొని, వారికి మరింత స్థానం, అధిక అవకాశాలు కల్పించడానికి మద్దతు లభిస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం 50% సీలింగ్‌ను సడలించేందుకు చట్ట సవరణ బిల్లు ప్రవేశపెట్టే నిమిత్తం ప్రణాళికలు సిద్ధం చేసింది. దీనితో, రిజర్వేషన్ల కోటా పరిమితిని నెమ్మదిగా పెంచవచ్చు. ప్రస్తుతం దేశంలో ఉన్న 50% రిజర్వేషన్ సీలింగ్ (పరిమితి) ను తొలగించడం ద్వారా, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు మరిన్ని అవకాశాలు ఉండనున్నట్లు తెలుస్తోంది. ఆర్డినెన్స్‌కు ఆమోదం లభించకపోవడం: ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ, ఆర్డినెన్స్ కు ఆమోదం లభించకపోవడంతో, జీవో (గవర్నమెంట్ ఆర్డర్) ద్వారా ఈ నిర్ణయాన్ని అమలు చేయాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ జీవో ద్వారా, కొత్త రిజర్వేషన్ విధానాన్ని త్వరలో అమలు చేయనుంది. ఈ జీవో కోసం ప్రభుత్వ ఆమోదం ఇప్పటికే సిద్ధం అవుతోంది. ఈ జీవో అమలు చేయడం ద్వారా, తెలంగాణలో బీసీ వర్గాలకు విద్య, ఉద్యోగాలు, పంచాయతీ ఎన్నికలలో మరింత ప్రాతినిధ్యం ఉంటుంది.

## యూరియా కొరతపై బీఆర్ఎస్ ఆందోళన



తెలంగాణలో అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో బీఆర్ఎస్ యూరియాపై ఆందోళన చేపట్టింది. అసెంబ్లీ సమావేశాలకు ముందు గన్‌పార్క్‌కు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెంటనే యూరియా సరఫరా చేయాలంటూ నినాదాలు చేశారు. గణపతి బప్పా మోరియా, కావాలయ్యా యూరియా అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు.

రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం తూతూ మంత్రంగా అసెంబ్లీ పెట్టిందని కేటీఆర్ విమర్శించారు. రైతుల సమస్యలపై మాట్లాడే ఆలోచన ప్రభుత్వం చయడం లేదని%ౌ%కచ్చితంగా 15 రోజులు అసెంబ్లీ నిర్వహించాలని బీఆర్ఎస్ తరపున కేటీఆర్ డిమాండ్ చేశారు.

రైతులకు యూరియా అందించాలని నిరసనకు దిగిన బీఆర్ఎస్.. అసెంబ్లీ నుంచి అగ్రికల్చర్ కమిషనరేట్‌కు ర్యాలీ వెళ్లారు. అక్కడ అధికారులకు వినతి పత్రం అందించారు. ఆ తరువాత వ్యవసాయ కమిషనర్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ నేతలు బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఆ తరువాత తెలంగాణ సచివాలయం దగ్గర బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. యూరియా సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సచివాలయం గేటు ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో పోలీసులను వారిని అదుపులోకి తీసుకున్నారు.

యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమని మండిపడ్డారు

2లో

## బీజేపీ అధ్యక్షుడు రాం చందర్ రావుకు అవమానం



హైదరాబాద్, ఆగస్టు 30: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం టీబీజేపీ సన్నాహక సమావేశం సాక్షిగా తెలంగాణ బీజేపీలో విభేదాలు బయటపడ్డాయి. ఈ సాయంత్రం(శనివారం) హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం తెలంగాణ బీజేపీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ భేటీలో టీబీజేపీ చీఫ్‌గా రాంచందర్‌రావు పేరుకు బదులుగా.. పదే పదే కిషన్‌రెడ్డి పేరును ప్రస్తావించారు ఎంపీ రఘునందన్‌రావు. రాంచందర్, రఘునందన్ మధ్య విభేదాల నేపథ్యంలోనే రఘునందన్ కావాలనే ఇలా అవమానించారంటూ ప్రచారం జోరుగా సాగుతోంది. ఇది ముమ్మాటికీ బీజేపీ అధ్యక్షుడు రాం చందర్ రావుకు జరిగిన అవమానమేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు




హైదరాబాద్, ఆగస్టు 30: స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇవాళ భేటీ అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది.అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు, ఇటీవలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. మరోవైపు సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై మంత్రి పొంగులేటి ప్రెస్ మీట్.. వివరాలు:

2లో

## ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలన్‌స్కీతో ప్రధానీ మోదీ ఫోన్ కాల్..



2లో

## అల్లు వారింట తీవ్ర విషాదం..

హైదరాబాద్: అల్లు వారింట తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తల్లి అల్లు అర్జున్ నానమ్మ అల్లు కనకరత్నం(94) కన్నుమూశారు. ఇవాళ(శనివారం) తెల్లవారుజామున ఆమె తుది శ్వాస విడిచారు. కాగా, ఇవాళ(శనివారం) మధ్యాహ్నం కోకాపేటలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు, బంధువులు వెల్లడించారు.దివంగత

2లో



## పీపీటీ ప్రజెంటేషన్‌పై మాటల యుద్ధం..



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు కాళేశ్వరంపై అసెంబ్లీలో పీపీటీ ప్రజెంటేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ నాయకులకు మధ్య మాటలయుద్ధం మొదలయ్యింది. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావు మీడియాతో మాట్లాడారు.. అసెంబ్లీలో పీపీటీ ఇస్తామని చెప్తుంటే.. కాంగ్రెస్ నేతలు భయపడుతున్నారని ఆరోపించారు. పీపీటీకి అవకాశం ఇవ్వడం లేదంటే.. వాస్తవాలను వినడానికి సిద్ధంగా లేరని అర్థం అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాటలు చూస్తుంటే.. ఆయనకు వాస్తవాన్ని అంగీకరించడం ఇష్టం లేదని తెలుస్తోందని చురకులు పెట్టారు. ఏ విషయం గురించైనా నిజానిజాలు కోర్టులో తెలుస్తాయని హరీష్ రావు స్పష్టం చేశారు.అయితే.. హరీష్ రావు మాట్లాడిన మాటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. ప్రతిపక్షాలకు అసెంబ్లీలో పీపీటీ ప్రజెంటేషన్ ఇచ్చే సాంప్రదాయం లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తమకు పీపీటీ అవకాశం ఇవ్వాలని లేఖ కూడా రాసినట్లు గుర్తుచేశారు. అయినా తమకు అవకాశం ఇవ్వలేదని పేర్కొన్నారు. అప్పుడు లేనిది ఇప్పుడు ఎలా ఉంటుందని ప్రశ్నించారు.

2లో

## యూరియా కొరతపై బీఆర్ఎస్ ఆందోళన

మాజీమంత్రి హరీష్‌రావు. యూరియా కొరతపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. కొరతకు కారణం కేంద్రమో, రాష్ట్రమో తేల్చాలన్నారు. యూరియా సమస్యను పరిష్కరించాల్సిందేనన్నారు. అప్పటి వరకు అసెంబ్లీని స్తంభింపజేస్తామన్నారు. యూరియా కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడూ యూరియా కొరత లేదని తెలిపారు.

అయితే బీఆర్ఎస్ నేతలకు కౌంటర్ ఇచ్చారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. యూరియాపై బీఆర్ఎస్ నేతలది కపట నాటకమని ఆరోపించారు. యూరియా కొరతకు కేంద్రం కారణమని తెలియదా అని మండిపడ్డారు. కేంద్రం వల్ల కొరత ఉంటే తమపై విమర్శలు చేయడం ఎందుకన్నారు. బీఆర్ఎస్ నాటకాలను రైతులు నమ్మరన్నారు.

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగింది
రేపు అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం
భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం
పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది
వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం
వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం
రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో పెట్టీ ఆమోదిస్తాం
గోశాలల పాలసీ విధి విధానాలపై చర్చించాం
2022 - 23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు
మిల్లర్లకు ఇచ్చిన 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు.. వారి పై పీడీ యాక్ట్ పెట్టడానికైనా ప్రభుత్వం వెనకాడదు
మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జీలను నియమించాలని కేబినెట్ నిర్ణయం
నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కు కేబినెట్ ఆమోదం

## ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలన్‌స్కీతో ప్రధానీ మోదీ ఫోన్ కాల్..

గత కొన్నేళ్ల నుంచి రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య భీకర యుద్ధం నడుస్తోంది. రెండు దేశాల్లో ప్రతీరోజూ ఎక్కడో చోట మిస్సైల్స్ దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికే రెండు దేశాలు చాలా నష్టపోయాయి. అయినా కూడా యుద్ధం ఆగటం లేదు. రష్యా యుద్ధం ఆపడానికి ఒప్పుకోవటం లేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని ఆపడానికి ఎంతో ప్రయత్నించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలు కూడా జరిపారు.పుతిన్ సానుకూలంగా స్పందించలేదు. ఇలాంటి సమయంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్ ఈ విషయంలో కలుగజేసుకునే అవకాశం కనిపిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తుతం చైనాలో ఉన్నారు. రేపు (ఆదివారం) చైనాలోని టియాన్‌జిన్ పట్టణంలో జరిగే షాంగై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమిట్‌లో పాల్గొంటారు. ఈ సమిట్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా పాల్గొంటారు. ఇలాంటి సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ జెలన్‌స్కీకి ఫోన్ చేశారు.యుద్ధం ఆపడానికి ప్రయత్నిస్తాం..

ప్రధాని నరేంద్ర మోదీ టెలిఫోన్ ద్వారా జెలన్‌స్కీతో మాట్లాడారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధం ప్రస్తావన తెచ్చారు. దేశంలోని పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. రష్యాతో యుద్ధం ఆపడానికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. ఆ పోస్టులో.. 'ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలన్‌స్కీతో మాట్లాడటం సంతోషంగా ఉంది. తాజా పరిణామాలపై ఆయన అభిప్రాయాలను విన్నాను. శాంతియుతంగా యుద్ధానికి వీలైనంత త్వరగా ముగింపు పలకడానికి సహకరిస్తామని చెప్పాం. ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తాం' అని పేర్కొన్నారు.

## కాళేశ్వరం పీపీటీ ప్రజెంటేషన్‌పై మాటల యుద్ధం..

బీఆర్ఎస్ నేతలు ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 6500 కోట్లు వడ్డీ కట్టడంలేదని బీఆర్ఎస్ చేస్తోన్న వాదన సరికాదని విమర్శించారు. వడ్డీ తాము కట్టకపోతే.. బీఆర్ఎస్ నేతలు కడుతున్నారా..? అని భట్టి నిలదీశారు.

## అల్లు వారింట తీవ్ర విషాదం..

నటుడు అల్లు రామలింగయ్య భార్య కనకరత్నం గతకొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. అనారోగ్యం కారణంగా ఆమె ఇవాళ తెల్లవారుజామున కన్నుమూశారు. అయితే అల్లు అర్జున్ ప్రస్తుతం ముంబైలో అట్లీ దర్శకత్వం వహిస్తున్న సినిమా పనుల్లో ఉన్నారు. ఆయనకు విషయం తెలిసిన వెంటనే ముంబై నుంచి బయలుదేరి హైదరాబాద్‌కు చేరుకున్నట్లు సమాచారం. సినీ పరిశ్రమలో ప్రముఖ ప్రొడ్యూసర్ అయిన అల్లు అరవింద్ తల్లి కన్నుమూయడంతో టాలీవుడ్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పలువురు సినీ ప్రముఖులు, నేతలు అల్లు కనకరత్నం మృతికి సంతాపం తెలుపుతున్నారు.

## ఘనంగా భోజ రెడ్డి జన్మదిన వేడుకలు



**పోచారం ఆగస్టు 30 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగుడా గ్రామం మాజీ వార్డ్ మెంబర్ ఆర్ బోజారెడ్డి జన్మదిన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఎర్ర రాజు, కొర్రెముల గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ మాటూరి రవికుమార్, బి 9 ఛానల్ రిపోర్టర్ విజయకుమార్, నవతెలంగాణ రిపోర్టర్ సాయికుమార్ ప్రత్యేకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చౌదరి కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేశ్వరరావు, నరేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పరకాల జూనియర్ సివిల్ కోర్టు అదనపు నాయమూర్తిగా శ్రీవల్లి శైలజ

**కాజీపేట, ఆగస్టు 30 (నమస్తే హైదరాబాద్ ):** కాజీపేట రైల్వే పర్సనల్ బ్రాంచ్ అధికారి జి. లక్ష్మి సురేఖ దంపతుల కుమార్తె శ్రీవల్లి శైలజ పరకాల జూనియర్ సివిల్ కోర్టు అదనపు నాయమూర్తి గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా,
ఖాజీపేట రైల్వే పర్సనల్ బ్రాంచ్ సిబ్బంది అందరు కలిసి కొత్తగా నియమితులైన న్యాయమూర్తిని సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది ఆమె కుటుంబానికి మాత్రమే కాకుండా ఆడపిల్లా అందరికీ చాలా గర్వకారణం అని అన్నారు శ్రీవల్లి విజయం పట్ల అపారమైన గర్వాన్ని వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థలో కెరీర్‌ను లక్ష్యంగా చేసుకున్న యువ ఆశావహులకు ఆమె సాధించిన విజయాన్ని,స్పూర్తిదాయకం అని అన్నారు.

ఈ ప్రత్యేక సందర్భంగా,
కొత్తగా నియమితులైన న్యాయమూర్తికి మరియు ఆమె కుటుంబానికి,కాజీపేట పర్సనల్ బ్రాంచ్ సిబ్బంది , సహోద్యోగులు మరియు శ్రేయోభిలాషులు తమ హృదయపూర్వక అభినందనలు తెలియచేశారు.



ఖాజీపేట పర్సనల్ బ్రాంచ్ స్టాఫ్ సన్మానం చేసినారు .ఈ కార్యక్రమంలో చీఫ్ ఆఫీస్ సూపరింటెండెంట్ యాష్ పాల్, ఆఫీస్ సూపర్డెంట్లు వస్కుల రవీందర్ ,పొన్నాల సురేష్ బాబు , దేవర సత్యనారాయణ, గూడూరు నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో క్రీడా నైపుణ్యం గల విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించాలి

### క్రీడలు పట్టణాలకే పరిమితం కాకూడదు
### విద్యార్థి దశలో క్రీడలు ఎంతో ముఖ్యం
### విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలి
### ఎంఈవో వాసం ప్రభాకర్



**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 30)** గ్రామీణ ప్రాంతాలలో క్రీడా నైపుణ్యం గల విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించాలని, విద్యార్థి దశలో క్రీడలు ఎంతో ముఖ్యమని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు.శనివారం మండల పరిధిలోని వర్ధమానుకోట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిఎస్పి సైరెడ్డి వెంకటరెడ్డి యారాల రామిరెడ్డి ఈదుల మురళి ఈదుల యాదగిరిల సహకారంతో నిర్వహించిన క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు పట్టణాలకే పరిమితం కాకూడదు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో నైపుణ్యం కలిగిన విద్యార్థులు ఉన్నారని వారు రాణించేందుకు సరైన సౌకర్యాలు లేక వెలుగులోకి రావడం లేదు అని అన్నారు. అలాంటి వారిని గుర్తించి వారిలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. విద్యార్థులకు శారీరక, మానసిక ఉల్లాసానిచ్చే క్రీడలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యతని ఇవ్వాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మండల స్థాయి క్రీడల్లో అండర్%-%14 బాలుర కబడ్డీ విభాగంలో ప్రథమ బహుమతి ఎంజేపీ నాగారం, ద్వితీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ ఫణిగిరి, బాలికల విభాగంగాలో కబడ్డీ ప్రథమ బహుమతి కేజీబీవీ నాగారం, ద్వితీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ ఈటూరు, అండర్%-%17 బాలుర కబడ్డీ విభాగంలో ప్రథమ బహుమతి ఎంజేపీ నాగారం, ద్వితీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ వర్ధమానుకోట, బాలికల విభాగంలో ప్రథమ జడ్పీహెచ్ఎస్ ఈటూరు, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ వర్ధమానుకోట, అండర్%-%14 బాలుర ఖోఖో విభాగంలో ప్రథమ ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ ఫణిగిరి, బాలికల విభాగంలో ప్రథమ జడ్పీహెచ్ఎస్ ఈటూరు, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ పసునూర్, అండర్%-%17 బాలుర ఖోఖో విభాగంలో ప్రథమ ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ పసునూర్, బాలికల విభాగంలో ప్రథమ జడ్పీహెచ్ఎస్ ఈటూరు, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ వర్ధమానుకోట, అండర్%-%14 వాలీబాల్ విభాగంలో ప్రథమ ఎంజేపీ నాగారం, ద్వితీయ జడ్పీహెచ్ఎస్ ఫణిగిరి, అండర్%-%17 వాలీబాల్ విభాగంలో ప్రథమ బహుమతి ఎంజేపీ నాగారం, ద్వితీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ నాగారం పాఠశాలలు గెలుపొందినట్లు తెలిపారు. అనంతరం కబడ్డీ, ఖో%-%ఖో, వాలీబాల్ ఆటలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎం.ఐలయ్య, విద్యుత్ ఏఈఈ మహేంద్రకుమార్, దాతలు యారాల రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఈరేటి స్వప్న అంజయ్య, ప్రధానోపాధ్యాయులు ఎండీ బురహానొద్దీన్, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ యాకయ్య, ఫిజికల్ డైరెక్టర్‌లు కృష్ణమూర్తి, రమేష్, కళమ్మ, మహేశ్వరి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కోసం బారులు తిరిగిన రైతులు

**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని పలు ఫెర్టిలైజర్ షాపుల ముందు రైతులు ఎరువుల కోసం యూరియా కోసం గత నాలుగు ఐదు గంటలుగా బారులు తీరారు ఈ సీజన్లో వర్షాలు ఆలస్యంగా రావడంతో రైతన్నలు తమ పంటలను సాగు చేయడం కోసం యూరియాతోపాటు ఎరువుల కోసం మున్సిపల్ కేంద్రానికి వచ్చి పడిగాపులు కాస్తున్నారు అధికారులు మాత్రం యూరియా కొరత లేదని స్టాక్ ఉందని ప్రకటిస్తున్న వ్యాపారులు మాత్రం కృత్రిమ కొరతను సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్నారు కొంతమంది వ్యాపారులు యూరియా స్టాక్ బోర్డులో రాయకుండా ఇతర ప్రాంతాలలో దాచిపెట్టి రైతులకు అధిక ధరలకు అమ్మడమే కాకుండా యూరియా తోపాటు పురుగుల మందు లేదా దుక్కిపిండి తీసుకుంటేనే యూరియా ఇస్తామని లింకు పెట్టడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు అసలే ఈ సంవత్సరం వర్షాలు ఆలస్యంగా కురవడంతో పాటు రైతన్నలు కూడా తమ పంట పొలాలను వ్యవసాయ భూములను సాగు చేయడంలో వెనుకడుగు వేయడంతో పాటు వర్షాల కారణంగా రైతులందరూ ఒకేసారి సాగుకు సమాయాత్తం కావడంతో ఇదే ఆధునిక భావించిన వ్యాపారులు తమ ఇష్టానుసారంగా ఎరువులు పురుగు మందులు విత్తనాలను విక్రయిస్తున్నారు స్థానిక వ్యవసాయఅధికారుల తో పాటు విజిలెన్స్ అధికారులు వచ్చేసమాచారాన్ని వ్యాపారులకు ముందే చేరవేయడంతో వారు జాగ్రత్త పడుతూ అధికారులకు మాత్రం తప్పుడు లెక్కలు చూయించి ఏదో నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తుండడంతో వ్యాపారులు ఆడింది ఆట పాడిన పాటగా నడుస్తున్నది స్థానిక వ్యవసాయ అధికారులు మాత్రం తనిఖీలు చేయకుండా కేవలం ఆఫీసులకే పరిమితం అవుతున్నారు రైతులు యూరియా కోసం గంటల కొద్ది నిరీక్షణ చేస్తున్న వారు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో రైతులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు వ్యవసాయ అధికారులతో పాటు మండల స్థాయి అధికారులు కూడా షాపులను ప్రతినిత్యం



తనిఖీ చేయడంలో విఫలమయ్యార అనేది వాస్తవమని రైతులు తెలిపారు గంటల తరబడి యూరియా కోసం బారులు తీరిన అధికారులు మాత్రం కనీసం స్పందించడం లేదని వారు తెలిపారు ప్రభుత్వ%శీ% మాత్రం యూరియా కొరతలేదని ప్రకటిస్తున్న మండల కేంద్రాల్లో మాత్రం యూరియా కొరతను సృష్టిస్తూ తమ ఇష్టానుసారంగా విక్రయించుకుంటున్నారని అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వ్యాపారుల షాపులను ప్రతినిత్యం తనిఖీ చేయాలని వారు కోరారు.

## ఫ్రీ రిపబ్లిక్ డే క్యాంప్ ఎంపికలు నిర్వహించిన అనురాగ్ యూనివర్సిటీ



**పోచారం ఆగస్టు 30 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగుడా లో ఉన్న అనురాగ్ యూనివర్సిటీలో విశ్వవిద్యాలయ స్థాయి ఫ్రీ రిపబ్లిక్ డే క్యాంపు ఎంపికలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటరీ ఎనిమిది యూనిట్ల నుండి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ ఎం రామకృష్ణ ప్రాంతీయ సంచాలకులు ఎన్ఎస్ఎస్ భారత ప్రభుత్వం, శ్రీ నరసింహ గౌడ్ రాష్ట్ర నోబెల్ అధికారి తెలంగాణ రాష్ట్రం, శ్రీ ఎన్ సంజయ్ నాయక్ ప్రాంతీయ సంచాలకులు ఎన్ఎస్ఎస్ హైదరాబాద్, అనురాగ్ యూనివర్సిటీ సీఈఓ శ్రీమతి ఎస్ నీలిమ, ఇంజనీరింగ్ విభాగం డీన్ డాక్టర్ వి విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఎంపికల ద్వారా మొత్తం 45 మంది వాలంటీర్లను విశ్వవిద్యాలయా స్థాయిలో తమ యూనిట్లో ప్రాతినిధ్య ఊహించడానికి ఎంపికయ్యారు. అనురాగ్ యూనివర్సిటీ నుండి డాక్టర్ సి మల్లేష్ కార్యక్రమ సమవన్యాయకర్త ఎన్ఎస్ఎస్, కార్యక్రమాధికారులు పురుషోత్తం, సంతోష్ కుమార్, డాక్టర్ దివాకర్, బాలకృష్ణ, ఎన్సిసి అధికారి సౌరబ్ బర్పుటే హాజరై విద్యార్థులు ఉత్సాహపరిచారు. ఈ ఎంపికలు, క్రమశిక్షణ, బృందస్ఫూర్తి, సేవాభావం అనే ఎన్ఎస్ఎస్ లక్ష్యాలను ప్రతిబింబించాయి, వాలంటరీలను రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో ఉన్న అవకాశాలు సిద్ధం చేస్తాయని అన్నారు.

## అనంత పద్మనాభస్వామి అవతారంలో వినాయకుడు..

పార్వతీపురం మన్యం జిల్లాలో ఏర్పాటుచేసిన అనంత పద్మనాభస్వామి గణనాధుడు విగ్రహం అందరినీ ఆకర్షిస్తుంది. పార్వతీపురం పట్టణంలోని మోటుపర్తి వారి వీధిలో గణేశ నవరాత్రి వేడుకలు ఘనంగా సాగుతున్నాయి. కమిటీ సభ్యులు ఈ ఏడాది వినూత్న ఆలోచనతో అనంత పద్మనాభ స్వామి రూపంలో గణపయ్యను ప్రతిష్ఠించారు. పద్మనాభ స్వామి ఆలయంలో ఉన్న నేలమాలిగల నమూనాను ప్రతిబింబించేలా మండపాన్ని తీర్చిదిద్దారు. ఆరు గదుల ఆకృతిలో మండపం నిర్మాణం చేసి, ఒక గదిలో నాగబంధం బిగించారు. మిగతా గదుల్లో వజ్రాలు, వైడూర్యాలు, బంగారు ఆభరణాల రూపకల్పనతో ఆకట్టుకునేలా అలంకరించారు. విశిష్టమైన

5 లో

# పర్వతగిరి మండలంలో యూరియా కొరతతో తన పత్తి పంట తానే పీకేసిన రైతు

## ఎరువుల సరఫరాలో అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయింది మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**పర్వతగిరి(నమస్తే హైదరాబాద్ ):**వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం ఏబి తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఉట్టి తండా కు చెందిన భూక్యా బాలు నాయక్ అనే రైతు తనకు ఉన్న భూమి లో పత్తి పంట సాగు చేస్తున్నారు గత నెల రోజులు గా యూరియా దొరకకపోవడంతో మనోవేదన గురై ఆత్మహత్య ప్రయత్నం చేయగా తన భార్య, గ్రామస్తులు కలిసి ఆపారు తన గోడు దయన్నకి తెలియాలని దయన్న రావాలని లేనిపక్షంలో తాను ఆత్మ హత్య చేసుకుంటానని అనగా ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు తక్షణమే రైతు వ్యవసాయ పంట వద్దకు వచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:

వ్యవ్యసాయ క్షేత్రానికి కి వెళ్లి రైతు దీన స్థితి కి చలించి వరంగల్ కలెక్టర్ కి ఫోన్ చేసి రైతుల బాధలు తెలియజేసి తక్షణమే రైతులకు యూరియా ఇవ్వాల్సిందిగా కోరారు.

ప్రజాపాలన అని ప్రజలని ఈ ప్రభుత్వం ప్రజలని రాక్షసులు గా వేదిస్తున్నారని.

కెసిఆర్ హయాంలో రాజులుగా బ్రతికిన రైతులు ఈ రోజు యూరియా దొరకక తన పంటపొలాన్ని నాశనం చేసుకునే పరిస్థితి వచ్చింది.

ఒకప్పుడు తెలంగాణ లో రైతు రాజ్యంగా ఒక వెలుగు వెలగగా నేడు రాక్షస రాజ్యం నడుస్తుంది.

ఎరువుల సరఫరా లో అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయింది.

నాడు కెసిఆర్ హయాంలో 6 నెలల ముందే ఎరువులు నిలువ చేసి రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసే వారు కానీ ఈ ప్రభుత్వానికి ముందు చూపులేక రైతులను ఆగం చేస్తున్నారు.

రైతులకోసం నాడు కెసిఆర్ కరెంట్ కోతలు లేకుండా, సాగునీరు సమస్యలు రాకుండా ఎరువుల కొరత లేకుండా చేస్తే,

ఈ దూర్మార్గపు ప్రభుత్వం అన్నింట్లో ముందు చూపు లేక బంగారు తెలంగాణగా ఉన్న రాష్ట్రాన్ని కనీసం బతుకుదెరువు కూడా లేకుండా చేస్తుంది.

ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి సాగునీరు అందక మరియు యూరియా కొరతతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 20 వేల రూపాయలు నష్టపరిహారం

ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు,

వీరితోపాటు ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ,జిల్లా,మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు సోషల్ మీడియా నాయకులు రైతులు ఉన్నారు.

# కుటుంబ సమేతంగా విఘ్నేశ్వర పూజలో పాల్గొన్న బైరు రాములు గౌడ్





**పోచారం ఆగస్టు 30 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగుడా పరిధిలో వెంకటాద్రి టౌన్షిప్ ఫస్ట్ పేస్ 40 ఫీట్లు నెలకొల్పిన వినాయక నవరాత్రుల్లో భాగంగా మాజీ సర్పంచ్ బైరు రాములు గౌడ్ కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వినోద్ కుమార్, కమిటీ సభ్యులు, కాలనీవాసులు పూజలో పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో అన్నదానం కార్యక్రమం నిర్వహించిన బాబు సింగ్

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో అయ్యప్ప అసోసియేషన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ బాలాజీ జ్యువెల్లర్స్ యజమాని బాబు సింగ్. మనోహర్ కుటుంబ సమేతంగా వచ్చి గణపతి కి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి . అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాలు లో ప్రతి సంవత్సరం కుటుంబ సమేతంగా వచ్చే గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అన్నారు. వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. మండల ప్రజలకు ఆ భగవంతుడు చల్లని దీవెనలు ప్రతి ఒక్కరికి ఉండాలని అన్నారు. గణపతి కి ప్రత్యేక పూజలు చేసినందుకు చాలా సంతోషకరమన్నారు. వారితోపాటు. అయ్యప్ప అసోసియేషన్ కమిటీ సభ్యులు గొడిశాల మల్లేష్, తీగల దయాకర్ గౌడ్, నిమ్మల యాదగిరి, గ్రామ ప్రజలు భక్తులు అధిక



సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు రవి

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):**కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ గుడ్ సెట్ రోడ్ లో బాబు జగ్జీవన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా బాబు జగ్జీవన్ యూత్ అసోసియేషన్ గణేష్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు నిన్న రాత్రి జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి. రాష్ట్ర కార్మిక నాయకుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని గణనాథుని కోరడం జరిగింది. అలాగే తగు జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనం చేసుకొన వలసిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు అధ్యక్షులు, గురజాల రమేష్, బాలకృష్ణ, బాలు, కన్న, కాలనీ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొనడం జరిగింది.



# ముసాయిదా ఓటర్ లిస్ట్ పై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం



**నాగారం నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 30)** ముసాయిదా ఓటర్ లిస్ట్ పై అభ్యంతరాలు ఉంటే తెలియజేయగలరని కోరుతూ శనివారం నాగారం మండల కేంద్రంలోనీ ఎంపీడీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డిఇఓ మండల స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఒక్కరు తమ ఓటును చెక్ చేసుకోవాలని సూచించారు. ఓటర్ లిస్టులో ఏమైనా తప్పిదాలు ఉన్నా చనిపోయిన వారి పేర్లు తొలగించకుండా ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. గ్రామాల్లో నాయకులు పార్టీలకు అతీతంగా ముసాయిదా ఓటర్ లిస్ట్ సవరణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరికిషోర్ శర్మ ఎంపీడీవో మారయ్య వివిధ పార్టీల నాయకులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సమేతంగా విఘ్నేశ్వర పూజలో పాల్గొన్న బైరు రాములు గౌడ్




**పోచారం ఆగస్టు 30 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగుడా పరిధిలో వెంకటాద్రి టౌన్షిప్ ఫస్ట్ పేస్ 40 ఫీట్లు నెలకొల్పిన వినాయక నవరాత్రుల్లో భాగంగా మాజీ సర్పంచ్ బైరు రాములు గౌడ్ కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వినోద్ కుమార్, కమిటీ సభ్యులు, కాలనీవాసులు పూజలో పాల్గొన్నారు.

# వినాయకుడి నిమజ్జనం రోజున ప్రత్యేక పూజలు చేసిన పోచారం కమిషనర్ నిత్యానంద్



**పోచారం ఆగస్టు 30 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ ఆవరణలో నెలకొల్పిన వినాయకుని నిమజ్జనం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించిన పోచారం కమిషనర్ నిత్యానంద్. నిత్యానంద మాట్లాడుతూ పోచారం మున్సిపాలిటీ ప్రజలు, అధికారులు ఈ సంవత్సరం మొత్తం సంతోషంగా ఉండేలా చేయమని ఆ విఘ్నేశ్వరుని కోరుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అశోక్, సానిటరీ ఇన్స్పెక్టర్ కోట వెంకటేశ్వర్లు , ఏ ఈ మహిపాల్, మున్సిపల్ ఆఫీస్ స్టాప్, సిబ్బంది పాల్గొన్నారు.

# నవజీవన్ నగర్ గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్):** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో గణేష్ మండపంలో శనివారం ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ఆర్ కే రాజు పటేల్, కోశాధికారి దయానంద్, ఉపాధ్యక్షుడు రవీందర్, సీనియర్ అడ్వైసర్ సురేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సురేష్ సింఘానియా, ఆర్గనైజర్ సెక్రటరీ,ఆంజనేయులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కోఆర్డినేషన్ కమిటీ మెంబర్ గా రామరాజు యాదవ్



**ఉప్పల్, ఆగస్టు 30 ( నమస్తే హైదరాబాద్):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కోఆర్డినేషన్ కమిటీ మెంబర్ గా పొడతరపు రామరాజు యాదవ్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ కోకన్వీనర్ రెవెల్లి రాజు , అసెంబ్లీ కన్వీనర్ చల్ల ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామరాజు యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఉప్పల్ అసెంబ్లీ కోఆర్డినేషన్ కమిటీ మెంబర్ గా నియమించిన భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కోఆర్డినేషన్ కమిటీ మెంబర్ గా నియమితులైన రామరాజు యాదవు కు భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రతినిధులు, కాలనీల అసోసియేషన్ ల ప్రతినిధులు, పలు పార్టీలు నాయకులు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు.

## గొట్టముక్కల కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య




**నమస్తే హైదరాబాద్ ఆగస్టు 30 (ధర్మసాగర్):** ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలో గొట్టముక్కల కుమార్ మరణించగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వారి స్వగృహానికి వెళ్లి వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్



**ఉప్పల్, ఆగస్టు 30 ( నమస్తే హైదరాబాద్ ):** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ హబ్సిగూడ డివిజన్ లోని కాకతీయ నగర్, మహేశ్వరి నగర్ లలో ఏర్పాటుచేసిన గణపతి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సంజయ్ పటేల్ ,బోమ్మగోని రఘుపతి గౌడ్,డివిజన్ ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్, అల్కాపురి సురేష్ ,బానోత్ రమేష్ నాయక్,కట్ట భాస్కర్ ,కొండేరు స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, ఆగస్టు 30 ( నమస్తే హైదరాబాద్):** గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మల్లాపూర్ డివిజన్ లోని పలు చోట్లలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రీన్ హిల్స్ కాలనీ ఫేజ్-2 వెల్ఫేర్ అసోసియేషన్, బ్రహ్మపురి కాలనీ, అంజి గౌడ్ ఫర్నిచర్స్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో నెమలి అనిల్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

# ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

- పాల్గొన్న పోలీస్, రెవెన్యూ, ట్రాఫిక్ అధికారులు





**ఉప్పల్, ఆగస్టు 30 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్స వాల్లో భాగంగా శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి.రాజు, డి.ఇ. వినీల్ గౌడ్ , ఉప్పల్ సి.ఐ. కె.భాస్కర్, డి.ఐ. రామలింగారెడ్డి, ఎక్సైజ్ సి.ఐ. ఓంకార్, ఎస్ఐలు చిరంజీవి, మధు, వినయ్, సమత, తహసీల్దార్ కె. వాణిరెడ్డి, డిప్యూటి కమిషనర్ సునీల్ కుమార్, ట్రాఫిక్ సీఐ లు నాగరాజ్, మల్లేష్, వివిధ శాఖల అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి ఏటా ఉత్సవాలు అంగరంగ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలి : కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





**ఉప్పల్, ఆగస్టు 30 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ లోని సాయిరాం నగర్ కాలనీ, బీరప్ప గడ్డలో అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన గణనాధుల వద్ద ప్రత్యేక పూజలలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రసాద వితరణ కార్యక్రమంలో ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కౌకొండ జగన్, బింగి శ్రీనివాస్, మహమూద్, శ్యామ్ బాలు, గణేష్, మార్క శీను, సాయిరాం నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సీతారామ చారి అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలను దర్శించుకున్న బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్






**ఉప్పల్, ఆగస్టు 30 ( నమస్తే హైదరాబాద్):** నాచారం డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీ పెయింటర్ అసోసియేషన్, భవాని నగర్, ఎర్రకుంట, మల్లాపూర్ లలోని వినాయక మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని గణనాధుని దివ్య ఆశీస్సులు పొంది మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కో- కన్వీనర్ పోతగాని గోపాల్ గౌడ్ అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, గంధమల్ల గోపి,భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాచారం డివిజన్ కల్చరల్ ఇంచార్జ్ మంజులవాణి,కళావతి తదితరులు పాల్గొన్నారు.

# కేఎల్ రెడ్డి నగర్ లో పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ పనులు ప్రారంభం

## -పరమేశ్వర్ రెడ్డి ని ఆశ్రయించిన వెంటనే పనులు మొదలు





**ఉప్పల్, ఆగస్టు 30 ( నమస్తే హైదరాబాద్ ):** మల్లాపూర్ డివిజన్ లోని కే.ఎల్. రెడ్డి నగర్ లో పెండింగ్ లో ఉన్న డ్రైనేజ్ పనులు, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ని డ్రైనేజీ పనులను పొడిగించాలని కోరిన వెంటనే అధికారులను పరమేశ్వర్ రెడ్డి ఆదేశించడంతో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ సమస్యను పరిష్కరించడం జరిగింది. శనివారం అధికారులు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పరమేశ్వర్ రెడ్డి, కప్పర సాయి కిరణ్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ డివిజన్ జాయింట్ సెక్రటరీ ఉ ఒదాం శ్రీనివాస్, మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మైథిల్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 30 ( నమస్తే హైదరాబాద్):** డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాలను సందర్శించి అన్నదాన కార్యక్రమం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, కుమార స్వామి, రహీం కాలని ,వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం దొంగిలించిన వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

## 24 గంటలలో కేసును చేదించిన దేవర్పుల పోలీసులు




**దేవర్పుల, ఆగస్టు 30 ( నమస్తే హైదరాబాద్):** దేవర్పుల మండలం ధరావత్ తండాకు చెందిన వాంకుడోత్ దేవా నాయక్ కు చెందిన రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్ గుర్తు తెలియని దొంగలు శనివారం ఉదయం దొంగిలించారు. వారు దేవరుప్పల పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా 24 గంటల లోపు అట్టి కేసును పాలకుర్తి సీఐ పర్యవేక్షణలో దేవరుప్పుల ఎస్ఐ మరియు పిఎస్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి ఈ కేసును చేదించారు. శాలిగౌరారం మండలం మనిమద్దే గ్రామానికి చెందిన శివరాత్రి పవన్ అనే వ్యక్తి దొంగిలించి దాన్ని అమ్మడానికి వెళ్ళుచుండగా సింగరాజుపల్లి టోల్గేట్ వద్ద పట్టుకొని అరెస్టు చూపించినారు ఇట్టి కేసులో ప్రతిభను చూపిన పాలకుర్తి సీఐ మరియు దేవరుప్పుల ఎస్సై సిబ్బంది అశోక్ యాకూబ్ యాకేష్ మరియు ఏవో సల్మాన్ పాషాను డిసిపి రాజ మహేంద్ర నాయక్ మరియు ఏసిపి అంబటి నరసయ్య గార్లను అభినందించారు.

# జై దుర్గా భవాని ఫ్రెండ్స్ ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన పరమేశ్వర్ రెడ్డి

- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 30 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ చాకలి బస్తీలో జై దుర్గా భవాని ఫ్రెండ్స్ ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. గణేష్ నవ రాత్రుల సందర్భంగా ఉప్పల్ లో ఏర్పాటు చేసిన చేసినా గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడీ ఆశీస్సులతో ఉప్పల్ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలోవినాయక మండప సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి హిల్స్ కాలనీలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

## పూజకి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** వినాయక చవితిని పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సాయి హిల్స్ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు గణనాథుని మూడవ రోజు పూజ కార్యక్రమం లొ రవళిక హనుమంతు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజకి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షాకార్యదర్శులు ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, పెద్దలు, మహిళలు తదితరులు భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదలు స్వీకరించారు.

# నెహ్రూ నగర్ లో ఘనంగా లక్ష్మీ గణపతి హెూమం

## అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన సిఐ కిషన్





**కాజీపేట్ ఆగస్టు 30 నమస్తే హైదరాబాద్** కాజీపేట్ మండలం మడికొండ నెహ్రూనగర్ లో సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గణపతి హెూమం శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధమ నవరాత్రి ఉత్సవాల లో మట్టి గణపతి నెలకొల్పారు. ఈ సందర్భంగా శనివారం రావికంటి వాసవి చంద్రశేఖర్ లు దాతలుగా వ్యవహరించి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సీఐ పుల్యాల కిషన్ హాజరై స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దాదాపు 350 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం వరంగల్ గణపతి నవరాత్రి ఉత్సవ సమితి సిద్ధి వినాయక కమిటీ నెలకొల్పిన మట్టి విగ్రహాన్ని సందర్శించి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మ ,రాజ్ కుమార్ కాలనీ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకతీయ నగర్ కాలనీ నూతన కమిటీ సభ్యులను సన్మానించిన మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండో డివిజన్ కాకతీయ నగర్ కాలనీ అధ్యక్షులుగా రెండోసారి ఎన్నికైన శ్రీమతి భాగ్యలక్ష్మి శంకర్ రెడ్డినీ మరియు నూతన కమిటీ సభ్యులకు రెండో డివిజన్లోని వార్డ్ ఆఫీసులో అధ్యక్ష కార్యదర్శులతో పాటు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్ సన్మానించారు. వారు వినాయక మండపం వద్ద కాకతీయ నగర్ కాలనీలో నేడు జరగబోయే అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు.

# బీసీలకు న్యాయం జరిగేలా రిజర్వేషన్లపై పరిమితిని ఎత్తివేస్తూ ప్రజా ప్రభుత్వ కేబినెట్ తీసుకున్న నిర్ణయం హర్షణీయం

## యువజన కాంగ్రెస్ హసన్ పర్తి మండల ప్రధాన కార్యదర్శి రుద్రారపు అనిల్



**నమస్తే హైదరాబాద్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వర్తించేలా, సామాజిక ఆర్థిక న్యాయం జరిగేలా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి గెజిట్ ఇవ్వాలని బలహీన వర్గాలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా ప్రభుత్వం ఈరోజు అసెంబ్లీలో కేబినెట్ సమావేశం ద్వారా నిర్ణయం తీసుకొని బలహీన వర్గాల ప్రజా ప్రభుత్వంగా చరిత్రలో నిలిచిందిబిజెపి కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ విధానాలతో బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడంలో విఫలమైంది.. ఇప్పటికైనా బిజెపిలో ఉన్న బలహీన వర్గాల నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి..ఓబీసీలు ఉన్న ప్రతి రాజకీయ పార్టీ బిజెపి విధానాలకు వారు బలహీన వర్గాల పట్ల వ్యవహరిస్తున్న తీరుకు నిరసన తెలుపుతూ కేంద్రంలో బిజెపిని గద్దె దించే వరకు ఒకటిగా పోరాడాలిప్రజాస్వామ్య పద్ధతిలో స్వతంత్ర అధికారాలు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడం కేంద్ర ప్రభుత్వ బాధ్యతవిచక్షణ అధికారాలు కలిగిన అత్యున్నతమైన పదవి దేశంలోనే ప్రథమ పౌరులు రాష్ట్రపతి అలాంటి గౌరవప్రదమైన పదవిని కూడా రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు బిజెపి వాడుకుంటుందిఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ విధానాలు మార్చుకొని రాజకీయ దురుద్దేశంతో కాకుండా ప్రజల ప్రయోజనం కోసం వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆర్థిక అసమానతలు తొలగి సామాజిక న్యాయం జరిగేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసేలా చట్టాలను రూపొందించి ఓబీసీలకు న్యాయం చేయాలని యువజన కాంగ్రెస్ హసన్ పర్తి మండల ప్రధాన కార్యదర్శి రుద్రారపు అనిల్ డిమాండ్ చేశారు

# అనంత పద్మనాభస్వామి అవతారంలో వినాయకుడు..


రూపంలో దర్శనమిస్తున్న అనంత పద్మనాభ స్వామి గణపయ్యను చూడటానికి స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి సైతం భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. అనంత పద్మనాభస్వామి గణపయ్య విగ్రహం దగ్గర భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. గణనాథుడి విభిన్న రూపం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తుతోంది. కమిటీ సభ్యులు తయారు చేసిన ఈ వినూత్న మండపం, గణపయ్య ప్రతిష్ట స్థానికులకు ఆకర్షణగా నిలిచింది. భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఈ విభిన్న రూపంలోని గణపయ్యను చూడటమే తమ అదృష్టంగా భావిస్తున్నారు భక్తులు. ఇప్పటివరకు ఎన్నో రూపాల్లో గణనాథుడిని చూశాం, కానీ ఈసారి ఇలాంటి పద్మనాభ స్వామి రూపంలో చూడటం ఒక అపూర్వ అనుభూతి అని అంటున్నారు భక్తులు.

# మణికంఠ కాలనీలో ఘనంగా గణనాధుని శోభాయాత్ర

### కూరగాయల అలంకారణలలో గణనాథుడు







**నమస్తే హైదరాబాద్ :** - గ్రేటర్ వరంగల్ 14 డివిజన్ మణికంఠ కాలనీలో మహాగణపతి మండపం నందు మణికంఠ కాలనీ డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 261 కిలోల బాహు బలి లడ్డును శోభాయాత్రగా పోచమ్మ గుడి నుంచి మహా గణపతి మండపం వద్దకి సుమారు 1000 మంది గణపతి భక్తుల ఆధ్వర్యంలో మహిళలు మంగళహారతులతో డప్పు చప్పుడులతో కోలాటాలతో డీజే భక్తి పాటలతో ఎంతో అంగరంగ వైభవంగా ఐదు గంటల పాటు శోభయాత్ర కొనసాగి గణపతి మండపంలో గణనాధునికి నైవేద్యంగా పెట్టి పూజ చేయడం జరిగింది.ఈ బాహుబలి లడ్డును వరుసగా మూడుసార్లు బయ్యా స్వప్న అశోక్ దంపతులు మూడు సంవత్సరముల నుంచి గణనాధునికి నైవేద్యంగా లడ్డు ప్రసాదమును పెట్టడం జరిగింది మొదటి సంవత్సరం 108 కిలోలు రెండవ సంవత్సరం 216 కిలోలు ఈ సంవత్సరం 261 కిలో లతో నైవేద్యంలో ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రముఖులు ప్రజాప్రతినిధులు కాలనీ పెద్దలు మహిళలు పిల్లలు ఆడపడుచులు బంధుమిత్రులు వ్యాపారవేత్తలు పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం మణికంఠ కాలనీ డెవలప్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు పోతు చంద్రశేఖర్ అధ్వర్యంలో కమిటీ సభ్యులు సూరినేని దేవేందర్ రావు కంచ శ్రీనివాస్ కంచ మహేందర్ ఆకుతోట రమేష్ కంచె రవీందర్ మారబోయిన అజిత్ కుమార్ ఓదెల తిరుపతి వెలిశాల రమేష్ బాబు చల్ల సాంబలింగం పాలాది సాగర్ ,గడ్డం బిక్షపతి భయ్యా అశోక్ భరత్ కర్రె కుమార్ రమేష్ కుమార్ గణేష్ నాగరాజు భగవాన్ రెడ్డి రవీందర్ ఉదయ్ రావు మరియు కాలనీ పెద్దలు ,ప్రముఖ వ్యాపారవేత్తలు 14 వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య మరియు అన్ని పార్టీలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగినది. మహాగణపతి మండపం లో గల గణనాధిని ఆశీస్సులు అందరిపై ఉండాలని వరంగల్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ గణనాధుని వేడుకోవడం జరిగింది

## స్థానిక ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా పనిచేయాలి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చొరవతో






**నమస్తే హైదరాబాద్ :** టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాలమేరకు ఫత్తేపురం, మాటేడు, పోలపల్లి గ్రామాల నాయకులతో సమన్వయ కమిటీ తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జీలతో కలిసి రెండు ఎంపీటీసీ క్లస్టర్ వేరువేరుగా జరిగిన సమావేశంలో నాయకులకు,కార్యకర్తలను సమన్వయ పరిచి స్థానిక ఎన్నికల్లో తమ సత్తా ఏంటో టిఆర్ఎస్ పార్టీకి చూపించాలని పిలుపునిచ్చారు.అందరూ కలిసికట్టుగా ఒక్కటిగా ముందుకు సాగాలని గెలుపే లక్ష్యంగా పని చేయాలని దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు హామ్య నాయక్ గారు,వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ , బాపు రెడ్డి ,చిత్తలూరి శ్రీనివాస్ ,పొనుగోటి సోమేశ్వరరావు జక్కుల రామ్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవి నాయక్,ఎస్సీ సెల్ మండల నాయకులు బచ్చలి లక్ష్మణ్, వివిద గ్రామాలఅధ్యక్షులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి నిమజ్జన వేడుకలు.!!




**నమస్తే హైదరాబాద్ :** మండల వ్యాప్తంగా వినాయక చవితి పండుగ శనివారం రోజు నుంచి వందలాది వినాయకుని విగ్రహాలకు మూడు రోజులుగా భక్తాదులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిత్యం అఖండ దీపారాధనలతో గణపతి గీతా లాపనతో పాటు భజన బృందాలు భజన పాటలతో పూజలు అందుకున్న గణనాథులు నిమజ్జనానికి బయలుదేరి వెళ్లారు.ప్రత్యేక మండపాలు, విద్యుత్ దీపాల అలంకరణతో పూజలు జరుగగా భక్తులు స్వాముల వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మండలంలో అధికారుల ఆంక్షలతో మండపాలు ఏర్పాటు చేసుకుని విగ్రహాలను కొలువు తీరిన గణపతులను సాయంకాలం బాల చెన్నా రెడ్డి కాలనీ లో లడ్డు వేలంపాటలో సాకే సుదర్శన్ 24000 రూపాయలకు సోంతం చేసుకున్నారు అనంతరం మండపాల నుంచి ప్రత్యేక వాహనాల్లో యువ భక్తాదులు ఉత్సాహంగా ఆటపాటలతో నృత్యంలతో తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు.

## 9 అజెండాలు ఆమోదంతో సమావేశం ముగింపు



**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలోని నగర పంచాయతీ లోని కౌన్సిల్ హాల్ సమావేశం నందు శనివారం చైర్మన్ ఎస్తేరమ్మ అధ్యక్షతన సాదరణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అయితే నిర్ణీత సమయం ప్రకారం 11 గంటలకు ప్రారంభం కావాల్సిన కౌన్సిల్ సమావేశం అరగంట ఆలస్యంగా ప్రారంభం కావడంతో టీడీపీ కౌన్సిలర్లు అసహనం వ్యక్తం చేశారు. జరగబోయే కౌన్సిల్ సమావేశాన్ని సకాలంలో నిర్వహించాలని వారు కోరారు. ఒకరిద్దరూ వైసిపి కౌన్సిలర్లు మాత్రమే వార్డులోని సమస్యలను ప్రస్తావించారు. అనంతరం మున్సిపల్ అధికారి చదివి వినిపించిన అజెండాలోని 9 అంశాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, వైసిపి, కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం వద్ద గౌరీ కుంకుమ పూజలు



**నమస్తే హైదరాబాద్ :** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ మండపం వద్ద ఘనంగా గౌరీ లక్ష్మీదేవి కుంకుమ పూజలు నిర్వహించారు. అర్చకులు శేషు వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు.నగరంలోని 14 వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ బీసీ బహుజన జిల్లా అధ్యక్షుడు అడుప మహేష్ సతీమణి నాగలక్ష్మి కొడుకు రాహుల్. మహిళలు కొత్తపెల్లి లక్ష్మి.నాయిని వసంత.విగ్రహ దాత శోభ. నాడ్రే రమ. తేట్టె రాజమణి. పూజలు జరిపారు ప్రతి సంవత్సరం సంతోషంగా నృత్యాలతో పాటలతో జరుపుకోవడం చాలా సంతోషకరమని అన్నారు

## తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** జమస్తాన్ పురం గ్రామ పంచాయితీ శివారు సుందర్ నాయక్ తండాకు పోయే దారి గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో తండ వాసుల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండటంతో స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి దృష్టికి తెలియజేసిన వెంటనే సొంత ఖర్చులతో మారమత్తులు చేయించడం జరిగింది.ఈ సందర్భంగా తండా వాసులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి కి పాలభిషేకం చేశారు.గ్రామ పార్టీ అధ్యక్షులు బలగాని వీరాస్వామి ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ భద్రు,తండ వాసులు రాము,వెంకన్న, వెంకటేష్,వీరన్న,రంగయ్య, రాములు ,సరిరాం, మంగు, భద్రమ్మ గార్లు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ...



**నమస్తే హైదరాబాద్ :** -తెలంగాణ రాష్ట్ర 6వ అసెంబ్లీ వర్షాకాల సమావేశంలో భాగంగా మొదటి రోజు అసెంబ్లీ సమావేశానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు... అనంతరం అసెంబ్లీ సమావేశాలలో గౌరవ సభ్యులతో కలిసి పాల్గొని మొదటిరోజు జూబ్లీహిల్స్ శాసనసభ్యులు దివంగత మాగంటి గోపీనాథ్ సంతాప సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టగా ఆ సభలో పాల్గొని గోపినాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు....

## 30 పోలీస్ యాక్ట్ అమలు-జిల్లా యస్.పి. జి. కృష్ణ కాంత్

**నమస్తే హైదరాబాద్ :**శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 30 వ తేదీ లోగా వరకు 30 పోలీస్ యాక్ట్30 పోలీస్ యాక్టు అమలలో ఉన్నందున్న ప్రజా సంఘాలు, యూనియన్లు, రాజకీయ పార్టీలు, సభలు, సమావేశాలు, ప్రదర్శనలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించాలంటే స్థానిక పోలీస్ అధికారి నుంచి ముందుగా అనుమతి తీసుకోవాలనీ ఆయన అన్నారు.ఎద్దైనా ప్రాంతంలో శాంతి భద్రతలకు భంగం కలిగే అవకాశం ఉంటే, పోలీస్ అధికారి ఆ సమావేశాన్ని నిషేధించవచ్చు, ఆంక్షలు విధించ వచ్చునీతెలిపారు. అనుమతి లేకుండా మీటింగ్, ర్యాలీలు గానీ ఏమైనా నిర్వహిస్తే పోలీస్ ఉన్నతాధికారులు అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన యెడల వారిపై చట్ట ప్రకారం చర్యలను తీసుకుంటామని తెలిపారు.

# ఆకుపాటి నివాసం వద్ద ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని పూజలో ప్రముఖులు





**నమస్తే హైదరాబాద్ :** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు పట్టణ రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ నివాసం వద్ద ఏర్పాటుచేసిన భారీ విఘ్నేశ్వరునికి పామూరు మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, వివిధ రంగాల ప్రముఖులు, పలువురు ప్రభుత్వ అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుపాటి కుటుంబ సభ్యులు ప్రముఖులను శాలువాలతో ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది. అనంతరం పసుపులేటి వీరయ్య దంపతుల ఆధ్వర్యంలో భారీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని, అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది. వినాయక చవితి నుంచి విగ్నేశ్వరుని మండపం వద్ద ఆకుపాటి ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం, డాన్స్ బేబీ డాన్స్ లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య, అచ్చుమాంబ దేవస్థానం చైర్మన్ అడుసు మల్లి నరసింహులు, భారతీయ స్టేట్ బ్యాంక్ అధికారులు సిబ్బంది, యూనియన్ బ్యాంక్ అధికారులు సిబ్బంది, విద్యుత్ శాఖ ఏడి కృష్ణారెడ్డి సిబ్బంది, విద్య శాఖ ఎంఈఓ కోటిరెడ్డి మరియు పలువురు ఉపాధ్యాయులు, ఎఫ్ సి గోడౌన్ అధికారులు మరియు సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శి జీవి అరవింద రెడ్డి, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు మెంటా నరసింహారావు, పట్టణ టిడిపి అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, పందిటి హరీష్ , మాజీ ఎంపీటీసీ కోటిరెడ్డి, బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, పోతురాజు వెంకటరత్నం, ఎంపీటీసీ నయాబా , జనసేన యలమందుల రహముల్లా, నరసింగు సాంబయ్య , మోబీనా మౌలాలి గద్దె సుధాకర్, వాయినేని రాఘవ, వార్డ్ నెంబర్లు ఆవుల నారాయణ,నీరుకట్టు రసూల్ , సందాని , గుత్తి మహేష్ , ఇండ్ల నరసింహారావు,గుత్తి కొండయ్య, ఖాజారంతుల్లా, గద్దె శేషు, మెడబలిమి వెంకట రావు, ఫత్తు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

# ఆడపడుచులకు కృతజ్ఞతలు..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి..!



**నమస్తే హైదరాబాద్ :** సూపర్ సిక్స్ – సూపర్ హిట్ కార్యక్రమంలో భాగంగా కారంపూడి మండల కేంద్రంలో నిర్వహించిన స్త్రీ శక్తి పథకాల అమలు విజయోత్సవ సభ ను జయప్రదం చేసిన మాచర్ల నియోజకవర్గ మహిళలందరికీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.మహిళల ఆర్దిక చేయూత కోసం తల్లికి వందనం,ఉచిత గ్యాస్ సిలిండర్లు,ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి బృహత్తర పథకాలను తీసుకొచ్చి, మహిళల ఆర్థిక ప్రగతికి దోహదపడుతున్న కూటమి ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మహిళా లోకం రుణపడి ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. విజయోత్సవ సభకు మండలాలు గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చి, భాగస్వాములైన మహిళలకు, స్వచ్ఛంద సేవ సంఘాల ఆడపడుచులకు,కూటమి పార్టీల మహిళా నాయకురాళ్లకు,కార్యకర్తలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు.

# వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలి!



### గతం కంటే మిన్నగా రైతులకు మెరుగైన సౌకర్యం కల్పించాలి.. పదవి బాధ్యతలను పొందినవారు పార్టీకి ప్రతిష్ఠతిచ్చేలా చేయండి..

### ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** నూతన కార్యవర్గం వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని, గతం కంటే మిన్నగా రైతులకు జరిగిన సేవలు చేయాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చెప్పారు. మద్దురుపాడు లో ఉన్న ఏఎంసీ మార్కెట్ యార్డులో పిఏ సి యస్, శనివారంఏఎంసి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారం మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ గా పోతుగంటి అలేఖ్య 13 మంది డైరెక్టర్లతో ప్రమాణస్వీకారం చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహాయక సంఘం మద్దూరుపాడు చైర్మన్ గా గుంటూరు మల్లికార్జున ఇద్దరు డైరెక్టర్లు తో ప్రమాణ స్వీకారం ఆయన సమక్షంలో చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్లు, డైరెక్టర్లను ఆయన శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతాంగం కోసం గిట్టుబాటు ధర లేనప్పుడు, వారికి ధైర్యం కల్పించాలని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కోరారు.1964 మార్కెటింగ్ చట్టం ప్రకారం ప్రతి నియోజకవర్గంలో ఏఎంసీని ఏర్పాటు చేశారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చేంత వరకు ఆరు నెలల పాటు ఉచితంగా గోడౌన్లను ఇస్తారు.ఆరు నెలలు దాటిన తర్వాత 20 పైసల వడ్డీతో ఇంకా కొంతకాలం కూడా గోడౌన్లలో ఉంచుకునే అవకాశం కల్పిస్తారు.పంటల రూపేణా కొంత సెస్‌ను వసూలు చేసి, ఆ మొత్తాన్ని రైతాంగం కోసం ఖర్చు చేస్తారు.గోడౌన్స్ నిర్మాణం, పశువులకు టీకాలు వేయించడం, రైతులను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేపడుతామన్నారు.

ఏ పంటలు వేస్తే అనుకూలంగా ఉంటుందో సెమినార్ల ద్వారా తెలియజేస్తారు.కావలి ఏఎంసీలో భూసార పరీక్షలు చేయించుకోవడానికి ఒక విభాగం ఉందని తెలిపారు.కావలి నియోజకవర్గంలో భూసార పరీక్షల ద్వారా రైతులకు తగిన సూచనలు ఇవ్వడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందవచ్చని సూచించారు.మద్దూరుపాడు సొసైటీ ద్వారా వచ్చే సెస్‌లో 20 శాతం కావలి ఏఎంసీ ద్వారా ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది.కావలి మార్కెటింగ్ యార్డ్‌లో ఇప్పటికే రూ. 16 కోట్లు ఉన్నాయి. కొత్త గోడౌన్ల నిర్మాణానికి నివేదికలు ప్రారంభమయ్యాయి.అలేఖ్య మున్సిపాలిటీ నడిపిన అనుభవం ఉంది కాబట్టి ఆమెను చంద్రబాబు నాయుడు , లోకేష్ సూచించారు.కొత్త గోడౌన్ల నిర్మాణానికి కావలితో పాటు, బోగోలు, అల్లూరు మండలాల్లో కూడా నివేదికలు సిద్ధం చేయాలని కోరారు.అతి తొందరలో ఇక్కడ నీటిని టెస్ట్ చేసే కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ చెప్పారు.మద్దూరుపాడు సహకార సొసైటీ ద్వారా రైతన్నకు ఉపయోగపడే పనులు చేస్తారని, వారికి సేవలు అందిస్తారని తెలిపారు.అలేఖ్య ఆధ్వర్యంలో కావలి మార్కెటింగ్ అభివృద్ధి చెందుతుందని, ఆమె కష్టపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, అధికారులు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గంగారావును సన్మానించిన నాయక్ సోదరులు



**నమస్తే హైదరాబాద్ :** బెల్లంకొండ మండలం బెల్లంకొండ గ్రామంలో నాయక్ సోదరులు ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాన్ని శనివారం దర్శించారు బెల్లంకొండ మండల బీసీ సెల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుంజా గంగారావు ఈ సందర్భంగా నాయక్ సోదరులు గుంజ గంగారావు ను ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానించారు గంగారావు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించుకోవాలని,గొడవలకు తావివ్వకుండా ఐకమత్యంతో కలిసి ముందుకు వెళ్లాలని చెప్పారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డిపర్తి సముద్రాన్ని, మరియు మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు పిఎస్కే మస్తాన్ షరీఫ్ ను నాయక్ సోదరులు శాలువాలతో సత్కరించి అభిమానం చాటుకున్నారు రాంబాబు ,నితీష్ మణికంఠు , తదితరులు పాల్గొన్నారు


# దివంగత సీఎం వైఎస్ఆర్ వర్ధంతి వాడవాడలా ఘనంగా నివాళి అర్పించండి!వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపు



**నమస్తే హైదరాబాద్ :** ,మాజీ ముఖ్యమంత్రి సంక్షేమ రథసారథి, పేదల పాలిట పెన్నిధి, రైతుల దైవం, దివంగత మహానేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి నివాళి కార్యక్రమాలను కందుకూరు నియోజకవర్గంలో వాడవాడలా ఘనంగా నిర్వహించి ఆ మహానేతకు ఘన నివాళి అర్పించాలని వైయస్సార్ పార్టీ శ్రేణులకు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. వర్ధంతి సందర్భంగా గ్రామాల్లో, పట్టణాల్లో, మండల కేంద్రాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి స్వర్ణ యుగ పరిపాలనలో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ, పేద వర్గ ప్రజలు, మహిళలు సాధించిన అభివృద్ధి, సంక్షేమాన్ని మననం చేసుకొని ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించాలని కోరారు.ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన విద్య, వైద్యం ప్రతి ఒక్కరికి ఉచితంగా అందాలని తను ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన కాలంలో ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, 108 లాంటి పథకాలను ప్రవేశపెట్టి ఉన్నతంగా అమలు చేసిన మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆయన వర్ధంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతి నిధులు,పార్టీ విభాగాల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు రాజన్న మరియు జగనన్న అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దివంగత మహానేత విగ్రహానికి నివాళులు అర్పించాలని విగ్రహం లేని ప్రాంతంలో ఆ మహనీయుని చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు తెలిపారు.

# ఒక మహోన్నత శిఖరాన్ని కోల్పోయిన తెలుగు నాటక రంగం :

**నమస్తే హైదరాబాద్ :** ప్రముఖ రంగస్థల నటులు దర్శకులు,నిర్మాత,నాటక రంగ ధృవతార,మహా కళాశిఖరం, అభినవ శ్రీకృష్ణదేవ రాయలగా పేరుగాంచిన కోనేటి సుబ్బరాజు ఆకస్మిక మరణం పట్ల పలువురు సంతాపాన్ని తెలియజేశారు.నాటకాన్ని ప్రేమించి, నాటకాన్ని అక్కున చేర్చుకుని,నాటకాన్ని లాలించి, నాటకాన్ని మనసారా ఆస్వాదించి, నాటకాన్ని నిరంతరం అర్పించి, నాటకమే తన ఊపిరిగా,నాటకమే తన జీవన ప్రయాణంగా,జీవిత గమ్యంగా మార్చుకొన్న మహా కళాకారుడు కోనేటి సుబ్బరాజు అని ఆయన ఖ్యాతిని పలువురు గుర్తు చేసుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ,తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అభిమానులు,పలువురు కళాకారులు శనివారం సంతాపం



తెలియజేశారు.పల్నాడు జిల్లా 75త్యాళ్ళూరు శ్రీ యోగి వేమన కళా పరిషత్ నిర్వాహకులు, కళాభిమాని 75త్యాళ్ళూరు హైస్కూలు హెచ్ఎం ఎ.శ్రీనివాస రెడ్డి,ప్రముఖ విద్యావేత్త కళాభిమాని బి.శివరామయ్య,పీఎన్ ఉపాధ్యాయుడు టి.చంద్రయ్య, కళాకారులు జి.రామబ్రహ్మ రెడ్డి,వి.ఎస్ పవన్,వి.ఎస్ దిలీప్ కుమార్,పీవి.సాయి రాఘవ, పీవి.కృష్ణ చైతన్యలు మాట్లాడుతూ కోనేటి సుబ్బరాజు మరణం కళారంగానికి తీరని లోటు అని సంతాపం తెలిపారు.తెలుగు నాటకరంగం ఒక మహోన్నత శిఖరాన్ని కోల్పోయిందని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సంతాపం తెలియజేశారు.

# మహిళల అభివృద్ధి చంద్రబాబు లక్ష్యం: ఎమ్మెల్యే ఏలూరి

**నమస్తే హైదరాబాద్ :** మహిళా సాధికారితే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు వేస్తున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మహిళలకు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో స్త్రీ శక్తి విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడంలో ముందుండే వ్యక్తి సీఎం చంద్రబాబు అన్నారు.

2004లోనే సీఎం చంద్రబాబు చదువుకునే ఆడబిడ్డల కోసం ఉచితంగా సైకిల్స్ అందించారని ఎమ్మెల్యే ఏలూరి గుర్తు చేశారు. మా అమ్మగారు పట్టుదలతో నన్ను చదివించారని ఆమె ప్రోత్సాహంతోనే నేను ఈ స్థాయిలో ఉన్నానని పేర్కొన్నారు. మహిళలకు అవకాశాలు ఇస్తే అద్భుతాలు చేస్తారని నమ్మిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. ప్రతి నెల రాజకీయాలకతీతంగా కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులను పొగాకు కంపెనీలు మోసం చేశాయని, ప్రభుత్వాన్ని ఒపించి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఐటిసి కంపెనీ మాత్రం రైతులకు హామీ ఇచ్చిన ప్రకారం చెప్పిన రేటుకు కొనుగోలు చేస్తున్నారని రైతాంగ పక్షాన ఐటీసీ కంపెనీ ధన్యవాదాలు తెలిపారు. ఆడబిడ్డలను, అక్కా చెల్లెమ్మలను సామాజికంగా, ఆర్థికంగా పైకి తీసుకొచ్చి వారి కాళ్లపై వాళ్లు సొంతంగా వ్యాపారాలు చేసుకొని ఎదగాలన్నదే తెలుగుదేశం పార్టీ విధానం అన్నారు. మహిళ సాధికారత, మహిళా స్వావలంబనను దృష్టిలో ఉంచుకొనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదించిన నా తెలుగు కుటుంబంలో భాగమైన స్త్రీ శక్తి విధానాన్నే సూపర్ సిక్స్ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళలు, యువత, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఆగస్టు 15 నుంచి ఉచిత ప్రయాణాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని గుర్తు చేశారు. మొత్తం 100 శాతం ఉన్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో 74 శాతమున్న ఐదు రకాల బస్సులైన పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకైనా ప్రయాణం సాగించవచ్చునన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను చూపిస్తే చాలు ఉచితంగా ప్రయాణించవచ్చునని తెలిపారు. ఆర్టీసీలో మొత్తం 11,449 బస్సులు ఉండగా 8,458 బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తోందన్నారు.

# సినిమా



## చనిపోతూ మరొకరి జీవితాల్లో వెలుగులు నింపిన అల్లు కనకరత్నమ్మ.

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నాయనమ్మ, అల్లు అరవింద్ తల్లి కనకరత్నమ్మ కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె శనివారం (ఆగస్టు 30 తుదిశ్వాస విడిచారు. దీంతో మెగా, కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. అల్లు అరవింద్, అల్లు అర్జున్, మెగాస్టార్ చిరంజీవి, రామ్ చరణ్, సాయి ధరమ్ తేజ్ తదితరులు కనకరత్నమ్మకు నివాళులు అర్పించారు. ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఇక చిరంజీవి ఉదయం నుంచి కూడా అల్లు అరవింద్ ఇంట్లోనే ఉన్నారు. అంత్యక్రియలు పూర్తయ్యే దాకా అన్ని పనులు చూసుకున్నారు. అత్తమ్మ పాడె కూడా మోసి తుది వీడ్కోలు పలికారు. అయితే కనక రత్నమ్మ అంత్యక్రియలు పూర్తయిన తర్వాత సాయంత్రం ఓ హాస్పిటల్ కార్యక్రమంలో చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన అత్తమ్మ చేసిన ఓ గొప్ప పని గురించి అందరితో పంచుకున్నారు. ‘ ఈ తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో మా అత్తగారు లేరు అనే వార్త వచ్చింది. అల్లు అరవింద్ ఇక్కడ లేరు, బెంగుళూరులో ఉన్నారు. నేను వెంటనే వెళ్లాను. ఆ సమయంలో మేము అనుకున్న ఆర్గాన్ డొనేషన్ విషయం గుర్తుకు వచ్చింది. ఆ అర్ధరాత్రి సమయంలో మా బ్లడ్ బ్యాంక్ స్వామి నాయుడుకి ఫోన్ చేసి ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రిలో టెక్నిషియన్స్ ని కనుక్కోజజ ఈ లోపు నేను ఆవిడ ఐ డొనేషన్ కి అంతా రెడీ చేస్తాను అని చెప్పాను. వాళ్లు రెడీగా ఉంటారు వస్తారు అన్నాడు. ఈ లోపు నేను అరవింద్ కు ఫోన్ చేసి ఇలా ఇవ్వాలి అని అనుకుంటున్నాను. నాకు అత్తమ్మ గారికి, మా అమ్మ గారికి మధ్య ఒక సారి ఇదే విషయంపై మాట్లాడకున్నాం. ‘ మీరు ఇస్తారా’ అని అడిగాను. కాలి బూడిద అయ్యే శరీరానికి చచ్చిపోయాక ఏం చేస్తాం అలాగే నీ ఇష్టం ఇచ్చేద్దాం అన్నారు. ‘అవయవదానం గురించి మా అత్తమ్మ ఎక్కడా సంతకం పెట్టలేదు కానీ నాకు ఆ మాటే ప్రతిజ్ఞ లాగా అనిపించింది. ఇదే విషయమై ‘ఏం చేయమంటావ్’ అని అరవింద్ ను అడిగితే ఓకే చేసేయి అన్నాడు. ఇవాళ ఉదయం ఆమె కళ్లను తీసి ఆస్పత్రికి పంపించాం’ అని చిరంజీవి చెప్పుకొచ్చారు ఇందుకు సంబంధించిన ఫోటోలను తన ఫోన్ లో నుంచి మీడియాకు చూపించారు మెగాస్టార్.




## రావిఆకులో అద్భుతమైన ఔషధ గుణాలు.. ఇలా చేస్తే సూపర్ బెనిఫిట్స్..!

రావి ఆకులు యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. అంతేకాదు.. రావి ఆకులలోని సమ్మేళనాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయి. ఇది డయాబెటిస్ బాధితులకు, రక్తంలో షుగర్‌ని కంట్రోల్ చెయ్యడానికి సహాయపడుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాజా, ఆకుపచ్చ రావి ఆకులను తీసుకుని శుభ్రంగా, రసాయనాలు లేకుండా కడిగి తీసుకోవాలి. వీటిని శుభ్రం చేసి నీటిలో వేసుకుని 10 నుంచి15 నిమిషాలు మరిగించాలి. ఆ తరువాత ఫిల్టర్ చేసి టీగా తాగవచ్చు. రోజుకు ఒకసారి ఇలా ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం మంచిది.

లేదంటే, రావి ఆకులను ఎండబెట్టి, పొడి చేసి ఒక టీస్పూన్ పొడిని నీటితో లేదా తేనెతో కలిపి రోజూ తీసుకోవచ్చు. ఇలా కూడా ఆకుల లోని గుణాలు శరీరం లోపలికి చేరి, ప్రయోజనం కలుగుతుంది.అయితే, రావి ఆకులను ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు చాలా ఎక్కువగా తగ్గిపోవచ్చు. అందుకే పరిమిత పరిమాణంలో మాత్రమే తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. లేదంటే, నిపుణుల సలహాతో వాడాలి. రోజూ వాడుతుంటే, ఆ తేడా తెలుస్తుంది.

రావి ఆకులలోని ఫ్లేవనాయిడ్లు, ఫినాలిక్ సమ్మేళనాలు గ్లూకోజ్ అతిగా రక్తంలో కలవడాన్ని తగ్గిస్తాయి. ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. డయాబెటిస్ నియంత్రణతో పాటు, రావి ఆకులు జీర్ణక్రియను మెరుగుపరచడం, ఒత్తిడిని తగ్గించడం వంటి ఇతర ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కాబట్టి చాలా మేలు జరుగుతుంది. అయితే,డయాబెటిస్ మందులు తీసుకునే వారు రావి ఆకులను ఉపయోగించే ముందు డాక్టర్‌ని సంప్రదించాలి. ఎందుకంటే ఈ ఆకులు, మందుల వల్ల మొత్తంగా షుగర్ లెవెల్స్ అతిగా పడిపోవచ్చు.



## చెరుకు రసం వీరికి విషంతో సమానం.. తాగితే అంతే సంగతులు..

చెరకు రసం.. చాలా మంది ఇష్టంగా తాగుతారు. తీయగా, చల్లగా ఉండే ఈ పానీయం దాహాన్ని తీర్చడమే కాకుండా, తక్షణ శక్తిని ఇస్తుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, ఎలక్ట్రోలైట్స్, ఐరన్, కాల్షియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయని ఆయుర్వేదం కూడా చెబుతుంది. కానీ, ఈ తీపి పానీయం అందరికీ మంచిది కాకపోవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.చెరకు రసం ఎవరికి మంచిది కాదు?

చెరకు రసం సహజమైనది అయినప్పటికీ, అందులో చక్కెర శాతం చాలా ఎక్కువ. దీనివల్ల కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ఇది ప్రమాదకరంగా మారవచ్చు.

మధుమేహ వ్యాధిగ్రస్తులు:

ఒక గ్లాసు చెరకు రసంలో సుమారు 40-50 గ్రాముల చక్కెర ఉంటుంది. ఇది సాఫ్ట్ డ్రింక్స్‌లో ఉండే చక్కెరతో సమానం. ఈ చక్కెర రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను వేగంగా పెంచుతుంది. అందుకే టైప్ 1 లేదా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు ఈ రసానికి దూరంగా ఉండాలి.బరువు తగ్గాలనుకునేవారు:

బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి చెరకు రసం మంచిది కాదు. ఇందులో కేలరీలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఒక 250 మి.లీ. గ్లాసులో 150-180 కేలరీలు ఉంటాయి. ఇవన్నీ దాదాపుగా చక్కెర నుండే వస్తాయి. దీన్ని తరచుగా తాగడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంది.

రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు:

రోడ్డు పక్కన అమ్మే చెరకు రసం పరిశుభ్రంగా ఉండకపోవచ్చు. రసం తీసే యంత్రాలు సరిగా శుభ్రం చేయకపోవడం, మురికి నీరు లేదా కలుషితమైన ఐస్ వాడటం వల్ల ఇన్‌ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది. వృద్ధులు, పిల్లలు, లేదా అనారోగ్యం నుండి కోలుకుంటున్న వారికి ఇది కడుపు నొప్పి, విరేచనాలు వంటి సమస్యలను కలిగించవచ్చు.

కాలేయ సమస్యలు ఉన్నవారు:

సాధారణంగా చెరకు రసం కాలేయానికి మంచిదని చెబుతారు. అయితే కొవ్వు కాలేయం లేదా సిర్రోసిస్ వంటి సమస్యలు ఉన్నవారికి ఇది హానికరంగా మారవచ్చు. చెరకు రసం ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయంపై ఒత్తిడి పెరిగి, పరిస్థితి మరింత దిగజారవచ్చు.

దంత సమస్యలు ఉన్నవారు:

చెరకు రసం ఎక్కువ తీపిగా ఉండటం వల్ల దంతాలకు అతుక్కుంటుంది. ఇది బ్యాక్టీరియా పెరగడానికి కారణమై దంతాలు పుచ్చిపోవడం లేదా చిగుళ్ళ సమస్యలకు దారితీయవచ్చు. అందుకే, చెరకు రసం తాగిన వెంటనే నీటితో పుక్కిలించడం లేదా పళ్ళు తోముకోవడం మంచిది.

జీర్ణ సమస్యలు ఉన్నవారు:

జీర్ణక్రియలో ఇబ్బందులు, గ్యాస్ లేదా ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ ఉన్నవారు చెరకు రసాన్ని ఎక్కువగా తాగకూడదు. ఇందులో ఉండే చక్కెరలు కడుపులో త్వరగా పులిసిపోయి, గ్యాస్ లేదా అసౌకర్యాన్ని కలిగిస్తాయి.

చెరకు రసం రుచికరమైన పానీయమే అయినా, అందరికీ మంచిది కాదు. మధుమేహం, ఊబకాయం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీన్ని తాగకుండా ఉండటం ఉత్తమం. ఆరోగ్యంగా ఉన్నవారు కూడా పరిశుభ్రమైన చోట మితంగా మాత్రమే తాగాలి. గుర్తుంచుకోండి, ఏది అతిగా తీసుకున్నా అది హానికరమే.






## ఆసియా కప్ నుంచి ఏడుగురు స్టార్ ప్లేయర్స్ దూరం.. అసలు ఏం జరుగుతోంది?

ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమవుతుంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఈ టోర్నమెంట్‌లో చాలా మంది అభిమానుల అభిమాన ఆటగాళ్లు ఆడటం లేదు. ఈ జాబితాలో భారతదేశం నుంచి నలుగురు, పాకిస్తాన్ నుంచి ఇద్దరు, బంగ్లాదేశ్ నుంచి ఒక ఆటగాడు ఉన్నారు. ఈ ఆటగాళ్ల పేర్లు చూసి అభిమానులు నిశ్చయంగా నిరాశ చెందుతారు.భారత వన్డే జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ ఈసారి ఆసియా కప్‌లో ఆడటం లేదు. ఎందుకంటే, ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. రోహిత్ గత సంవత్సరమే టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు.

విరాట్ కోహ్లీ

భారత దిగ్గజ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ కూడా ఈసారి ఆసియా కప్‌లో ఆడటం లేదు. రోహిత్‌తో పాటు, కోహ్లీ కూడా గత సంవత్సరమే టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు.

శ్రేయస్ అయ్యర్

భారత బ్యాట్స్‌మెన్ శ్రేయస్ అయ్యర్ ఆసియా కప్‌లో ఆడటం లేదు. ఎందుకంటే అతన్ని జట్టుకు సెలక్ట్ చేయలేదు.

కేఎల్ రాహుల్

భారత బ్యాట్స్‌మెన్ కేఎల్ రాహుల్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నప్పటికీ, అతన్ని కూడా ఆసియా కప్ జట్టులోకి సెలక్ట్ చేయలేదు.

బాబర్ ఆజం

పాకిస్తాన్ స్టార్ బ్యాట్స్‌మెన్ బాబర్ ఆజం కూడా ఈసారి ఆసియా కప్‌లో ఆడటం లేదు. అతన్ని కూడా జట్టులో ఎంపిక చేయలేదు. బాబర్ చాలా కాలంగా పాకిస్తాన్ టీ20 జట్టుకు దూరంగా ఉన్నాడు.

మహమ్మద్ రిజ్వాన్

పాకిస్తాన్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ మహమ్మద్ రిజ్వాన్ కూడా ఆసియా కప్‌లో ఆడటం లేదు. అతన్ని కూడా పాకిస్తాన్ జట్టులో సెలక్ట్ చేయలేదు.

షకీబ్ అల్ హసన్

బంగ్లాదేశ్ దిగ్గజ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ కూడా ఈసారి ఆసియా కప్‌కు దూరమయ్యాడు. గత సంవత్సరమే అతను టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు.



## ఆసియా కప్ కోసం కోచ్‌గా గంభీర్.. స్పెషల్ రోల్?లో ధోని.. బీసీసీఐ మాస్టర్ ప్లాన్

టీ20 వరల్డ్ కప్ 2026కు కొన్ని నెలల ముందు భారత క్రికెట్‌లో సంచలనం సృష్టించే ఒక వార్త వెలువడింది. ఒక నివేదిక ప్రకారం.. బీసీసీఐ ఎంఎస్ ధోనిని మళ్లీ టీమిండియా మెంటార్‌గా నియమించాలని చూస్తోంది. ధోని గతంలో 2021 టీ20 వరల్డ్ కప్ సమయంలో భారత జట్టుకు మెంటార్‌గా వ్యవహరించాడు. ఆ సమయంలో రవిశాస్త్రి హెడ్ కోచ్‌గా ఉన్నారు. నివేదికల ప్రకారం.. ధోనికి ఆఫర్ ఇప్పటికే ఇచ్చారు. అయితే, అతను ఈ ఆఫర్‌ను రిజెక్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.టీమిండియాకు ధోని మెంటార్ అవుతాడా?

బీసీసీఐ అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. ఎంఎస్ ధోని మెంటార్‌గా భారత క్రికెట్‌లో నెక్స్ట్ జనరేషన్ టీంను రెడీ చేయడంలో సాయపడగలడు అని అన్నారు. అయితే, ధోని ఈ ఆఫర్‌ను అంగీకరించకపోవడానికి ప్రధాన కారణం గౌతమ్ గంభీర్ కావచ్చు అని ఆ అధికారి చెప్పాడు. 2021లో ధోని మెంటార్‌గా ఉన్నప్పుడు, భారత జట్టు టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్‌కు కూడా వెళ్లలేకపోయింది.కొన్ని ఇతర నివేదికల ప్రకారం.. ధోని ఐపీఎల్ 2026 తర్వాత ఐపీఎల్‌కు కూడా గుడ్ బై చెప్పే అవకాశం ఉంది. ఐపీఎల్ 2026 టీ20 వరల్డ్ కప్ 2026 ముగిసిన తర్వాత నెలలోనే ప్రారంభమవుతుంది. యువ ఆటగాళ్లకు ధోని సలహాలు ఎంతో సహాయపడతాయనడంలో సందేహం లేదు. కానీ, అతని ఆలోచనా విధానం గౌతమ్ గంభీర్ కంటే భిన్నంగా ఉండవచ్చు.

టీ20 వరల్డ్ ఛాంపియన్ కెప్టెన్ ధోని

మొదటి టీ20 వరల్డ్ కప్ 2007లో జరిగింది. ఫైనల్‌లో భారత్ పాకిస్తాన్‌ను 5 పరుగుల తేడాతో ఓడించి చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. ఆ తర్వాత 2014లో ధోని కెప్టెన్సీలోనే భారత జట్టు టీ20 వరల్డ్ కప్ ఫైనల్ ఆడింది. దురదృష్టవశాత్తు.. ఆ మ్యాచ్‌లో టీమిండియా 6 వికెట్ల తేడాతో ఓడిపోయింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..